నందిపాడ్ శివాలయంలో 'మా ఊరి ప్రేమకథ' చిత్రంముహూర్తం షాట్

క్లాప్‌కొట్టి షాట్‌ను ప్రారంభిస్తున్న శివనం మదన్‌మోహన్

మిర్యాలగూడటౌన్, ఆగస్టు 10 : వారాహి బ్యానర్‌పై నిర్మిస్తున్న మా ఊరి ప్రేమ కథ చిత్ర ముహుర్తాన్ని పట్టణంలోని నందిపాడ్ శివాలయంలో శనివారం నిర్వహించారు. తొలిషాట్‌ను స్థానిక బీజేపీ నాయకులు శివనం మదన్‌మోహన్ క్లాప్‌కొట్టి ప్రారంభించారు. వారాహి బ్యానర్ వారు శివాలయ అభివృద్ధికి రూ. 5 లక్షలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రచయిత దర్శకులు అంజిఅయాన్, కంకుల రవీంద్రకుమార్, వెంకటేశ్వర్లు యాదవ్, శంకర్, భార్గవ్, గిరి పాల్గొన్నారు.

ANURAG ENGINEERING COLLEGE
(An Autonomous Institution)
(Accredited by NAAC A+, Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH)
Ananthagiri (V & M), Kodad, Suryapet (Dt.)
www.anurag.ac.in Mobile: 98487 22701, 99899 76767
CORRIGENDUM
NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR B.TECH UNDER 'B' CATEGORY SEATS FOR ACADEMIC YEAR: 2024-25
Candidates seeking admissions into First Year B.Tech. for the Academic Year 2024-25 (15% Management quota and 15% NRI quota) in the following courses as per AICTE approval of intake.

B.Tech:	ECE	CSE	CSM	EEE	Civil	IT
	36	54	36	09	09	18

Admissions to the following are subjected to the outcome of the Honorable Courts and clearance from the Govt. of Telangana.

Course	Adjusted seats	B-Category seats
CSE	120	36
CSM	120	36

The students can apply by taking application form either from the college website or college office on or before 17-08-2024. Application fee Rs. 500/- and **the tuition fee Rs.90,000/-**. The admissions will be made as per the orders of the Govt. of Telangana and guidelines given by the competent authority.
Date: 09-08-2024 Sd/- Principal
Engineering Engineers

केनरा बैंक Canara Bank
Syndicate
ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్, రికవరీ సెక్షన్, హైదరాబాద్, IవA అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్ - 500029, సెల్: 9440492936

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ క్రెడిటార్‌కు కుదువ పెట్టబడిన చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, M/s భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిష్టర్ ఆఫీస్ - సర్వే నెం. 303/A, పెదకాపర్తి, చిట్యాల (మండ), నల్గొండ జిల్లా, తెలంగాణ - 508114, డైరెక్టర్లు & హామీదారులు శ్రీమతి సి హెచ్.కిరణ్మయి, W/o శ్రీ సి హెచ్.సహదేవరావు, H.No. -A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508 204, శ్రీ Ch.P.A.S.చౌదరి, S/o శ్రీ సి హెచ్.సహదేవరావు, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204. శ్రీ సి హెచ్.శ్రీహరి, S/o స్వర్గీయ సుబ్బారావు, H.No. 18-158/1, దీక్షిత్‌నగర్, హుజూర్‌నగర్ మండలం, నల్గొండ - 508204, శ్రీ అరబండి కృష్ణారావు, S/o శ్రీ వెంకట రామయ్య, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, శ్రీమతి ఎం.సరిత W/o స్వర్గీయ ఎం.రాంగోపాల్‌రావు, H.No. 1-3-68, ఫ్లాట్ నెం. 203, హేమ బాస్కుర రెసిడెన్సీ, వీధి నెం. 6, హబ్సీగూడ, హైదరాబాద్ - 500007, శ్రీ చావ సహదేవరావు, S/o శ్రీ చావ నారాయణ, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, శ్రీ మడతనపల్లి నర్సింహారావు S/o శ్రీ ఎం.వీరయ్య, చైతన్య స్కూల్ వీధి, బస్సుస్టాండ్ దగ్గర, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, శ్రీమతి అరబండి సీతమ్మ W/o శ్రీ వెంకట రామయ్య, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, M/s భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, H.No. 2-2-374/32/A, ఫ్లాట్ నెం. 32, గ్రౌండ్ ఫ్లోర్ శ్రీ సాయినగర్, రోడ్డు నెం.8, నాగోలు, హైదరాబాద్- 500068, ఫ్లాట్ నెం. 38 40 నెం.161, బృందావన్ కాలనీ, నర్సింగి, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ - 500075, ప్రాణసిద్ధం వహిస్తున్న దీని ప్రొప్రైటర్ & రుణగ్రహీత భూక్య సురేష్ నాయక్, S/o లక్ష్మణ్ సింగ్, Drt 11/41 KMC క్యాంపస్, వరంగల్, తెలంగాణ - 506007 వారి నుండి కెనరా బ్యాంక్‌కు గల బకాయి 11-10-2023 నాటికి రూ. 12,98,53,152.95 (పన్నెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల ఒక వంద యాభై రెండు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)లు మరియు దానిపై 11-10-2023 నుండి వర్తింపచేయని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలను రాబట్టుకొనే నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కుదువ/చార్జి చేయబడిన దిగువ తెలిపిన చరాస్తులను కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనపర్చుకున్నారు మరియు వాటిని 28 ఆగస్టు, 2024 "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" మరియు "అక్కడ ఏముంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

చరాస్తుల యొక్క వివరణ మరియు వివరాలు
ఇంపోర్టెడ్ ఫుడ్ & బెవరేజ్ మ్యానుఫేక్చరింగ్ యూనిట్
(i) ఫ్రూట్ చిప్స్ అండ్ స్టిక్స్ డ్రైయింగ్ మరియు ఫ్రయింగ్ ఎక్విప్‌మెంట్ (100 కెజి/గంట)
(ii) ఫ్రూట్ పీలింగ్ అండ్ డీకోడింగ్ ఎక్విప్‌మెంట్ (400 ఫ్రూట్స్/గంట)
(iii) ఫ్రూట్ మరియు వెజిటబుల్ స్లైసింగ్ ఎక్విప్‌మెంట్ (400 ఫ్రూట్స్/గంట)
(iv) 60 TR చిల్లింగ్ ప్లాంట్ విత్ హిటాచి వాటర్ కూల్డ్ స్క్రూ రకం కంప్రెసర్స్ మరియు 30 కన్నా ఎక్కువ ఇంపోర్టెడ్ మెషినరీ బటమ్స్, ల్యాబరేటరీ, చిల్లర్స్ మరియు కోల్డ్ స్టోరేజ్ ఫ్యాక్టరీ మెషినరీ మరియు తెలంగాణ (హైదరాబాద్ - విజయవాడ రహదారి పైన), చిట్యాల మండలం, పెదకాపర్తి గ్రామం వద్ద ఎక. 2.2 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన స్టోరేజీ.
రిజర్వు ధర: రూ. 7,83,28,000/- ధరావతు: రూ. 78,32,800/-
ఇ-వేలం తేదీ & సమయం: 28.08.2024 & ఉ 11-30 గంటల నుండి మ. 12-30 గంటలు
ధరావతు డిపాజిట్‌కు చివరి తేది. 26.08.2024 సా. 5-00 గంటలు
రిజర్వు ధరలో 10% మొత్తాన్ని ధరావతుగా అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ వారి పేరిట తీసిన డిమాండ్ డ్రాఫ్టు రూపంలో డిపాజిట్ చేయవలెను. లేదా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్:CNRB0008316 వారి ఖాతాకి జమ అయ్యేలా RTGS/NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ రూపంలో 26.08.2024న సా. 5-00 గంటలకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను. ★ బ్యాంక్‌కు తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.
గమనిక: 25.08.2024న ఉ. 11.00 గంటలు మరియు మ. 3.00 గంటల మధ్య అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును.
ప్రత్యేక సూచన/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకండ్స్‌లో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత విచక్షణతో నివారించుకోవలెను. ఏదేని లోపాలకి/వైఫల్యానికి (ఇంటర్నెట్ అంతరాయం, విద్యుత్ అంతరాయం వగైరా)లకు కెనరా బ్యాంక్ గాని లేదా సర్వీస్ ప్రొవైడర్ గాని ఎలాంటి బాధ్యత వహించరు. ఇలాంటి పరిస్థితి రాకుండా నివారించుటకు బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్తు సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయాలను ఏర్పాటుచేసుకొనవలెను. తద్వారా అలాంటి పరిస్థితులను అధిగమించి వేలంలో విజయవంతంగా వారు పాల్గొనడానికి వీలు అవుతుంది.
తదుపరి వివరాలకు సంప్రదించండి: చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, హైటెక్ అగ్రికల్చర్ ఫైనాన్స్ బ్రాంచ్, టెలిఫోన్ నం. 040-23438636/637, సెల్: 9479940406
తేది: 09.08.2024, ప్రదేశం: హైదరాబాద్, అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పేదలకు వరం సీఎం సహాయ నిధి

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి
- హాలియాలో 91 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హాలియాలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, ఆగస్టు 10 : నిరు పేదకుటుంబాలకు సీఎం సహాయ నిధి వరమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 91 మందికి రూ.23.37 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం హాలియాలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చేయించుకున్న పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు అప్పుల పాలు కావద్దని గత బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం సహాయ నిధి పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, చెన్ను సుందర్‌రెడ్డి, అల్లి పెద్దిరాజు, వర్రా వెంకట్‌రెడ్డి, ఎక్కలూరి శ్రీనివాసరెడ్డి, వడ్డె సతీశ్‌రెడ్డి, నడ్డి లింగయ్య, అంజత్‌ఖాన్, అబ్దుల్ హలీం, జలీల్, రమేశ్, మార్క్, పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

- ఏఎస్పీ రాములు నాయక్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎస్పీ రాములు నాయక్

నీలగిరి, ఆగస్టు 10 : నల్లగొండను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఎస్పీ రాములునాయక్ తెలిపారు. నల్లగొండలో గంజాయి తాగుతున్న దాదాపు 80 మంది యువకులకు శనివారం వారి తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయిలో గంజాయి నిర్మూలించాలని స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా గంజాయి తాగిన, రవాణా చేసినట్లు తెలిస్తే 87126 70266 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. గంజాయి వల్ల కలిగే దుష్పరిణామాలు, నష్టాల గురించి ప్రముఖ సైకాలజిస్టు డాక్టర్ అనిల్ కుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐలు నాగరాజు, సంతోష్, ఎస్ఐలు నాగరాజు, ధర్మ, క్రాంతి, విష్ణు సిబ్బంది ఉన్నారు.

వన్‌టౌన్, రూరల్ పరిధిలలో..

నల్లగొండ వన్‌టౌన్ పరిధిలో గంజాయి తాగుతూ పట్టుబడిన వారికి సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నల్లగొండ రూరల్ పరిధిలోని వారికి రూరల్ ఎస్ఐ సైదాబాబు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు.

సెలవు దినాల్లోనూ స్కూళ్లు ఓపెన్

- చోద్యం చూస్తున్న అధికారులు

నకిరేకల్, ఆగస్టు 10 : నకిరేకల్ పట్టణంలో సెలవు దినాల్లో సైతం పలు విద్యా సంస్థలు కొనసాగుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. నకిరేకల్‌ప ప్రైవేటు పాఠశాలల నిర్వహణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంది. నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌ను కలెక్టర్ నారాయణరెడ్డి రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో దత్తత తీసుకున్నారు. మరోవైపు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని చాలా కాలం నుంచి కృషి చేస్తున్నారు. అయితే విద్యాశాఖ అధికారుల తీరు భిన్నంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నది. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేటు పాఠశాలలు నిర్వహించాల్సి ఉంది. తెలిసి కూడా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈవిషయంపై శుక్రవారమే కొందరు తల్లిదండ్రులు అధికారుల దృష్టికి వచ్చారు. అయినా ఫిర్యాదు వస్తేనే తప్ప ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోబోమని చెప్పడం వారు చెప్పడం విడ్డూరంగా ఉంది.

బడి నడుపుతున్నట్లు సమాచార మిస్తే సీఆర్పీని పంపిస్తాం

ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు మా నోటీసులో లేదు. అలా ఉంటే చెప్పండి వాళ్లకు షోకాజ్ నోటీసులు అందజేస్తాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలకూ సెలవు ఇవ్వాలి. ఒకవేళ పాఠశాలలను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటాం. బడి నడుపుతున్నట్లు సమాచారమిస్తే మా సీఆర్పీ పంపిస్తాం.
-నాగయ్య, ఎంఈఓ ,నకిరేకల్

'పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి'

రామగిరి, ఆగస్టు 10: పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదా వాసుదేవ్ డిమాండ్ చేశారు. నల్లగొండలోని పెన్షనర్ల భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు, ఈహెచ్ఐ, పీఆర్‌సీ విడుదల చేయాలన్నారు. అనంతరం శనివారం జన్మదినోత్సవం జరుపుకున్న పలువురు పెన్షనర్లను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు జెల్లా శ్రీశైలం, మహేశ్వర్, శంకర్ పాల్గొన్నారు.

జీఓ నంబర్ 33ను రద్దు చేయాలి : ఎమ్మార్పీఎస్

చిట్యాల, ఆగస్టు 10 : స్థానికత నిర్ధారణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 33ను వెంటనే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశాడు. ఈ జీఓ వల్ల మెడికల్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, స్వరాష్ట్రంలోనే విద్యార్థులు స్థానికేతరులుగా మారే దుస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి, ఆగస్టు 10 : కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గుర్తు తెలియన వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన గోరటి చంద్రయ్య(55)మండల కేంద్రంలో ప్లాస్టిక్ సీసాలు, బీరు సీసాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం తెల్లవారుజామున స్థానిక సాగర్ రోడ్డులోని సెంట్రల్ బ్యాంకు ముందు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.మృతుని కుమారుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్ఐ సీత్యా నాయక్ తెలిపారు.

కోణం ఫౌండేషన్ సేవలు హర్షనీయం : జడ్పీ సీఈఓ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

రామగిరి, ఆగస్టు 10: కోణం ఫౌండేషన్ శాస్త్ర సాంకేతికతను జోడించి రైతులకు అవసరమైన సేవలను అందించడం హర్షనీయమని జడ్పీ సీఈఓ ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి తెలిపారు. నల్లగొండలోని ఐటీ టవర్‌లో శనివారం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చేసే కార్యక్రమాల పోస్టర్లు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కోణం సాందీప్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జడ్పీ సీఈఓ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైంది కల్తీని గుర్తించేలా ఆయన రైతులను అవగాహన కల్పించడం గొప్ప విషయం అన్నారు. జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పి.రఘురామిరెడ్డి మాట్లాడుతూ రైతులు మేలైన యాజమాన్యల పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఫౌండేషన్ కార్యక్రమంలో భాగస్వామ్యమైన రైతులు మారెడ్డి జానకిరాంరెడ్డి-ఇస్మాయిల్ పల్లి, నిమ్మనగోటి రమేశ్- అడ్లూర్, మందడి నర్సిరెడ్డి అన్నెపర్తికి కృషి పయనీర్ అవార్డులను అందజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు, 2023-24లో దోమలపల్లి పాఠశాలలో ఎన్ఎస్‌సీలో టాపర్‌గా నిలిచిన వంటెపాక రాంచరణ్‌కు నగదుతోపాటు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎం.వీగోనారెడ్డి, డీఈఓ భిక్షపతి, కోణం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోగట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

నీలగిరి, ఆగస్టు 10 : ఇటీవల పోగొట్టుకున్న, దొంగలించబడిన 50 సెల్‌ఫోన్లు పోలీసులు శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో శనివారం ఏర్పాటు సమావేశంలో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి మాట్లాడారు. సెల్‌ఫోన్‌ను పొగొట్టుకున్న వారు సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా పొందవచ్చన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోతే వెంటనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి మొబైల్ వివరాలు నమోదు చేసుకుంటే ట్రాక్ చేయవచ్చాన్నరు. సెల్‌ఫోన్లు రికవరీలో ప్రతిభ కనబర్చిన టూ టౌన్ కానిస్టేబుల్ బాలకోటిని ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో నల్లగొండ టూటౌన్ సీఐ డానియల్ కుమార్, ఎస్ఐ రావుల నాగరాజు, సిబ్బంది బాలకోటి పాల్గొన్నారు.

కార్యాలయాల భూ దాత అభిమన్యుడు మృతి

అభిమన్యుడు(ఫైల్)

కట్టంగూర్, ఆగస్టు 10 : మండల కేంద్రంలోని తాసీల్దార్, ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీఏసీఎస్ భవన నిర్మాణాలకు భూ దానం చేసిన కట్టంగూర్‌కు చెందిన చౌగోని అభిమన్యుడు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందా రు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు అభిమన్యుడి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మృతికి ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, పార్టీల నాయకులు ఉన్నారు.

నేడు మిర్యాలగూడ, దేవరకొండలో మంత్రుల పర్యటన

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ :సమావేశంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్

డిండి: హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

మిర్యాలగూడ, ఆగస్టు 10: అడవిదేవులపల్లి ఎత్తిపోతల పథకం దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పురోగతిపై ఆదివారం నిర్వహించనున్న సమీక్షా సమావేశానికి రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రానున్నారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అడవిదేవులపల్లికి ఉద యం 11.30గంటలకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రానున్నందున అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, అర్జున్ పాల్గొన్నారు.

హెలిప్యాడ్ స్థలం పరిశీలన

డిండి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్యే బాలూనాయక్ ఆదివారంపరిశీలించారు. దేవరకొండ నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టు పనులపై రివ్యూ సమావేశానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,తుమ్మల నాగేశ్వర్‌రావు హాజరుకానున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో హెలిప్యాడ్, నీటిపారుదల ప్రాజెక్టుల రివ్యూ సమావేశం జరిపేందుకు ఏర్పాటు చేసిన హాల్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ గిరిబాబు, ఇరిగేషన్ డీఈ ప్రభాకర్, సీఐ సురేశ్, ఎస్ఐ రాజు, నాయకులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- ఎమ్మెల్యే వేముల వీరేశం

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, ఆగస్టు 10 : గ్రామాల్లో మౌలిక వసతులను కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వెల్మినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, దేశబోయిన మల్లమ్మ, బొంతల అంజిరెడ్డి, బట్టు అయిలేశ్ పాల్గొన్నారు.

వాడపల్లి వద్ద మునిగిన పుష్కరఘాట్లు

వాడపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది

దామరచర్ల, ఆగస్టు 10 : నాగార్జునసాగర్ నుంచి దిగువకు నీటిని వదులుతున్న క్రమంలో వాడపల్లి వద్ద నీటి ప్రవాహం భారీగా పెరిగింది. సాగర్ నుంచి 26 క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు సుమారు 4 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో అడవిదేవులపల్లి టెయిల్‌పాండ్ ప్రాజెక్టు వద్ద 7 టీఎంసీల నీటిని నిల్వ చేస్తూ మిగితా నీటిని దిగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు వదులుతున్నారు. వరద నీటికి వాడపల్లిలోని ఏడు పుష్కర ఘాట్లు, విద్యుత్తు స్తంభాలు నీట మునిగాయి. కృష్ణానదిలో వస్తున్న వరదనీటి ప్రవాహానికి మూసీనది ఎగువ దామరచర్ల వరకు నీటి బ్యాక్ వాటర్ పెరిగింది. టెయిల్‌పాండ్ వద్ద నుంచి మిషన్ కాకతీయ ప్రాజక్ట్‌కు 15 రోజుల క్రితం వరకు నీటి నిల్వ తగ్గిపోవడంతో రెండు మోటార్లను కిందకు దింపి నీటిని అందించడం జరిగింది. నేడు నీటి ప్రవాహం పెరిగి ఏడు క్యూసెక్కుల నీటి నిల్వ పెరగడంతో మిషన్ భగీరథ ప్రాజెక్టుకు నీటి లభ్యత పెరిగింది. దీనితో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

13 నుంచి మిర్యాలగూడలో ట్రాఫిక్ ఆంక్షలు : ఆర్డీఓ

మిర్యాలగూడ, ఆగస్టు 10 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్‌లో నిర్మిస్తున్న వంద అడుగుల జాతీయ జెండా స్థూపం నిర్మాణ పనుల నేపథ్యంలో ఈనెల 13, 14 సన్నాహక ఏర్పాట్లు, 15న స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గ్రౌండ్‌లో ప్రజలు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అలాగే పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ ముందు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు, మున్సిపల్ కార్యాలయం నుంచి టాకా రోడ్డు వరకు, రైతు బజార్ నుంచి ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్ వరకు, ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్ నుంచి టాకా రోడ్డు వరకు, ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్ పక్కన ఉన్న ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డులో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున అటుగా వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మా ర్గాలు చూసుకోవాలని సూచించారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

హాలియా, ఆగస్టు 10 : హాలియాలోని కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి